నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 3 | సంచిక: 189 | ఆదివారం, 03 నవంబర్, 2024 | పేజీలు - 4 | వెల : 3/-




## యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలి

**– సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: యువత స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని సిజిఆర్ ట్రస్టు చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బల్లెపు ధనరాజ్ అనే యువకుడి నూతన కెమెరాను స్థానిక నాయకులతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత కేవలం ఉద్యోగాలపైనే ఆధారపడకుండా తమ స్వయం శక్తితో స్వయం ఉపాధి పై ముందుకు సాగే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తమ కాలపై తాము నిలబడేలా స్వయం ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిమ్ముల దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నం శెట్టి సూర్యనారాయణ, నల్తూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**– మండల అధ్యక్షులు నత్తి దశరథ్.**

చౌటకుర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి నవంబర్02 ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర 500 బోనస్ పొందాలని చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని ఉప్పరిగూడెం, పోసాన్పల్లి బొమ్మ రెడ్డి గూడెం, తాడుదాన్ పల్లి గ్రామాల్లో శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఈశ్వర్ గౌడ్, గోవర్ధన్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీహరి దేవదాస్, భానుచందర్ మహేష్ గౌడ్ మక్సుద్దలి, ఎస్సాన్ పాష తెలుగు ఆంజనేయులు సాజిత్, నిస్సార్ మున్వర్ అలీ అజిస్ రసూల్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు



## బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం

కూకట్ పల్లీ నవంబర్ 02(వాస్తవ తెలంగాణ ) మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కుల గణ ప్రక్రియపై సూచనలు సలహాల సన్నాహక సమావేశం కొంపల్లి లోనీ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు . ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ జనరల్ సెక్రటరీ భూపతి రెడ్డి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణాలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఆమాటను నిలబెట్టడం ప్రతి కాంగ్రెస్ నేత బాధ్యతని అన్నారు. బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం సంపద సమాన పంపిణీ కొరకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కుల గణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ హయాంలోనే 2011లో కుల గణన జరిగిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కుల గణన జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అఖండ శివమాల ధరించిన ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి చంద్రప్ప మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు అఖండ శివమాల కార్తీక మాసమైన మొదటి రోజు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం మొదటి రోజుతో శివమాల ధరించి శివరాత్రి వరకు ఈ శివ మాల కొనసాగుతుందని ఈ సందర్భంగా దయాకర్ స్వామి తెలిపారు.



## ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ కి జన్మదిన శుభాకాంక్షలు వెలువ

కూకట్ పల్లీ నవంబర్ 02(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ సర్కిల్ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జోహార్ బాల్ మంచ్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ శనివారం ఏమ్మెల్సీ బలుమూరి వెంకట్ ని జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఐడియల్ కిచెన్ టిఫిన్ సెంటర్ ప్రారంభించిన మంత్రి సీతక్క



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని దొంతపల్లి లో ఐడియల్ కిచెన్ టిఫిన్ సెంటర్ను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐడియల్ కిచెన్ యజమాన్యం మాట్లాడుతూ మావద్ద అన్ని రకాల నాణ్యమైన వెజ్ టిఫిన్స్ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలకు లభిస్తాయని అన్నారు. ప్రారంభోత్సవ సందర్భంగా అన్లిమిటెడ్ వెజ్ టిఫిన్స్ కొంబోస్ 49 రూపాయలకే లభించును అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ కిచెన్ యజమాన్యం, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి బీమ్ భారత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డ్ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, మరియు మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 21 లక్షల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం రైతు వేదికలో శనివారం ఉదయం జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన 21 లక్షల రూపాయల విలువైన చెక్కులను పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, అధికారులు, లబ్ధడిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేతో ప్రజలకు న్యాయం:నీలం మధు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి పట్టణం అంబేద్కర్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డితో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేతో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

## కుల గణన సర్వే పత్రాల ఆవిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పత్రాలను టిజిఐఐసి ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నుంచి సహకారం అందించేలా కృషి చేస్తా:కౌన్సిలర్ చంద్రారెడ్డి హామీ

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: అగ్ని ప్రమాదంతో నష్టపోయిన మున్నా యాదవ్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహకారం అందించేలా కృషి చేస్తానని కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. దీపావళి పండుగ రోజు అగ్నిప్రమాదంలో కాలిపోయిన జిన్నారంలోని మల్లన్న కాలనీకి చెందిన మున్నా యాదవ్ కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. తన వంతు సహకారం అందిస్తానని చంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజు పాల్గొన్నారు.

## సంగారెడ్డి గిరిజన గురుకులాల్లో సంబరాలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం. సంగారెడ్డి జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థుల మిస్ చార్జీలు పెంచడం వల్ల విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో సంబరాలు జరుపుతున్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే మాకు మెచ్చార్జీలు పిలిస్తే బాగుంటుందని మేము చదువుకునేందుకు మాకు తోడ్పడతాయని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను గ్రహించిన గవర్నమెంట్ మేస్చార్యులు పెంచి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ నిరక్షణ రావు మాట్లాడుతూ. విద్యార్థులకు మిస్ చార్జీలు పెంచడం సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ఫ్రెండ్స్ తో చేస్తామని ఈ సంవత్సరం పెంచడం విద్యార్థులకు గర్వకారణం అని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ ఆనందోత్సవాల్లో ఉన్నారని ఆయన వివరించారు.

## అయ్యప్ప స్వాములు అన్న ప్రసాదం ప్రారంభించిన ఎమ్మెల్యే



కూకట్ పల్లీ నవంబర్ 02(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ మున్సిపల్ కె పి హెచ్ బి కాలనీ కన్యక పరామేశ్వరి దేవాలయంలో ఆలయ చైర్మన్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వాముల అన్నప్రసాదం ( బిక్షా ) కార్యక్రమాన్ని కూకట్ పల్లీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**– మండల అధ్యక్షులు నత్తి దశరథ్.**



చౌటకుర్,వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి నవంబర్ 02: ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర 500 బోనస్ పొందాలని సంగారెడ్డి చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని ఉప్పరిగూడెం, పోసాన్పల్లి బొమ్మ రెడ్డి గూడెం, తాడుదాన్ పల్లి గ్రామాల్లో శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఈశ్వర్ గౌడ్, గోవర్ధన్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీహరి దేవదాస్, భానుచందర్ మహేష్ గౌడ్ మక్సుద్దలి, ఎస్సాన్ పాష తెలుగు ఆంజనేయులు సాజిత్, నిస్సార్ మున్వర్ అలీ అజిస్ రసూల్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# వైకుంఠధామం సుందరికరణ పనులు పరిశీలించిన కార్పొరేటర్



కూకట్ పల్లీ నవంబర్ 02(వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ మున్సిపల్ అల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా వైకుంఠధామం పనులను కోటి రూపాయల నిధులతో సుందరికరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిఎచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించరు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శంషి గుడా వైకుంఠధామం సిసి రోడ్ పను లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మించాలనరు చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని. మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియచేసారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామనరు . ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఏఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కులగన సర్వతో ప్రజలకు న్యాయం మధు.



సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి పట్టణంలో అంబేద్కర్ భవనంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డిజిఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో కలిసి నీలమ్మదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి బీసీ కుల గణన సర్వే సామాజికంగా రాజకీయంగా చేయాలని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఊర్లో ప్రతి విలేజ్లో గులగలను ప్రతి కులానికి చేయాలని వారు తెలిపారు ఇలాంటి విభజన కులగనున చేస్తే మరికొన్ని సంవత్సరాల వరకు ఇబ్బంది ఉండకుండా ఉంటుందని తెలిపారు.

# అయ్యప్ప స్వామి సేవలో ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లీ నవంబర్ 02 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లీ సర్కిల్ కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ – 2 శ్రీ శ్రీ శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు ఎల్ నాగేశ్వరరావు ,ఎల్ రాజా ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవ అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,అడబాల షణ్ముఖ, గడ్డం వీర , వెంకట్ , సూర్య, పులగం సుబ్బు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్లో అర్చరి క్రీడలో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లిన విద్యార్థులు

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్ బీరంగూడ రావుస్ విద్య సంస్థ నుండి అక్టోబర్ 27వ రోజున జరిగిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు ప్రాంతంలో జరిగిన ఆర్చరి ఆటలో పాల్గొన 14 వయసు లోపు విద్యార్థులు 17 వయసు లోపు జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు. రావుస్ విద్యా సంస్థల నుండి ఎంపికైన విద్యార్థులు పేర్లు రెండవ బహుమతి, యమ్ గౌతమ్ సిల్వర్ మోడల్, మూడవ బహుమతి బి లోకేశ్వర్ బ్రాంచ్ మోడల్, పి హర్షవర్ధన్, కౌషిల్, నాలుగవ స్థానంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ ప్రభాకర్ రావు, సీఈవో పి నిదిన్ రావు, డైరెక్టర్ పి కీర్తన ప్రిన్సిపల్ ఉమాకశా షెనాయ్, అర్చరి కోచ్ కపిల్ గౌడ్, స్పందన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల విజయాన్ని ప్రోత్సహిస్తూ ఇంకా ఉన్నత స్థాయిలో క్రీడా లకు తల్లిదండ్రులకు విజయాలు తెచ్చి కీర్తి ప్రతిష్టలు పెంచాలని తెలిపారు.



# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పలువురి కుటుంబాలను పరామర్శ



సంగారెడ్డి,వస్తావా తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనిల్ కుమార్: సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల్ లోని రాయికోడ్, పంపాడ్, నాగ్వార్, ఇ టికెపల్లి కంజమాల్ పూర్, మాటూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి తో కలిసి పరమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని కుటుంబాలకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు సాయికుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల్ అధ్యక్షులు విట్టల్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ ,ఫోరమ్ అధ్యక్షులు తూకరం, యూత్ అధ్యక్షులు అంజి, ఇటికెపల్లి తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి , ఇటికెపల్లి మాజీ సర్పంచ్ పెంటయ్య , ప్రవీణ్, టెంపుల్ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, ఎంపీపీ కో ఆప్షన్ ఆబేద్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు అంజయ్య .మండల యువ నాయకులు హన్మంత్ రావు, కాశి బస్వారాజ్,మల్లు పటేల్, రాజు ముదిరాజ్ కిష్టా రెడ్డి, ప్రవీణ్, తదితరులు పార్టీ.నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి విరాళం

– ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



నవంబర్ 2 2024 వాస్తవ తెలంగాణ నగర్ ఇన్చార్జ్ బి రాజ్ కుమార్. కలియుగంలో ధర్మం నాలుగు పాదాల మీద నిలబడాలంటే ధర్మరక్షణకై దేవాలయాల నిర్మాణం కచ్చితంగా జరిగి తీరాల్సిన అవసరం ఉన్న సమయంలో హిందూ సమాజ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాగని దేవాలయ నిర్మాణం ఒకరితో జరిగే పని కాదు. కొంతమంది మహా దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంటుంది. ప్రస్తుత తరుణంలో అటువంటి మహాదాతల్లో మన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ముందు వరుసలో ఉంటాడనడం అతిశయోక్తి కాదు. మహాభారతంలో దానకర్ణునిగా పేరుగాంచిన ఆ కర్ణుని గుణగణాలు మనం చరిత్ర ద్వారా తెలుసుకోవడమే తప్పితే మనం చూసింది లేదు. కానీ ప్రస్తుతం మన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి చేస్తున్న దానాలకు అంతే లేదు, చేతికి ఎముకే లేదని ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకుంటూ ఉంటారు. ఇది మనం చూస్తున్న ప్రత్యక్ష నిదర్శనం. దానికి సాక్ష్యంగానే ఫరూక్ నగర్ మండల కడియాల కుంట గ్రామపంచాయతీ పరిధిలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ నూతన గుడి నిర్మాణానికి ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సునీత చందు నాయక్ ఆధ్వర్యంలో వారు అడిగిందే తడువుగా 2,22,222 రూపాయల విరాళం ఇచ్చారు. విరాళం ఇచ్చిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబం ఏడేడు తరాలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, అత్యున్నత పదవులలో కొనసాగుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తూ, ప్రజల క్షేమాభివృద్ధికి పోరాడే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కుటుంబానికి శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ తన ఆశీర్వచనాలు అందించాలని వారు ఆ భగవంతుని ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ, ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సునీత చందు నాయక్, డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్,మామిడి పల్లి ఎంపిటిసి కట్న మాదవి రవిందర్,కడియాల కుంట గ్రామపంచాయతీకి చెందిన సేవ్యనాయక్, మాజీ వార్డు సభ్యులు చందూలాల్, రమేష్, మరియు తావు సింగ్, రామచందర్, నరేందర్ పీర్యా, శంకర్, చట్ పట రవీందర్, మల్లేష్ నాయక్ తండావాసులు మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గాలక్ష్మణాచారి



వాస్తవ తెలంగాణమేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 02:- పిల్లల సంక్షేమం ,బాలల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా జాతీయ స్థాయిలో ఏర్పాటైన తెలంగాణ జవహర్ బాల్ మంచ్ సంస్థ లో రాష్ట్ర కో ఆర్డినేటర్ గా డాక్టర్ అక్కె నపల్లి లక్ష్మణాచారిని నియమించినట్లు సంస్థ జాతీయ కోఆర్డినేటర్ హాసన్ అమన్ ,రాష్ట్ర ఛైర్మెన్ మామిడి రిషికేశ్ రెడ్డి తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,వలస కార్మిక కుటుంబాల పిల్లలకు విద్యావకాశాల కల్పనలో విశేష కృషిచేస్తున్నందులకు లక్ష్మణచారిని జెబిఎమ్ నందు రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమించినట్లువారు తెలిపారు.

బీఆర్ఎస్ జాతకాలు మా దగ్గరున్నాయి..



# మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కుటుంబాలకు పరామర్శ

అందోల్,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి అనిల్: సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని రాయికోడ్, నాగ్వార్, ఇటికెపల్లి, కంజమాల్ పూర్, మాటూరు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి కలిసి శనివారం పరమర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ, తమ పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయని కుటుంబాలకు హామీ ఇవ్వడం జరిగింది.

# సోమాజిగూడ డివిజన్ లో ఘనంగా దీపావళి వేడుకలు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి సికింద్రాబాద్ నవంబర్ 01:- సోమాజిగూడ డివిజన్ స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ఆఫీస్ లో ఘనంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. అనంతరం బాణాసంచాలు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్, వెంకట్ తదితరులున్నారు



# బౌద్ధనగర్ డివిజన్ లో ఘనంగా సదర్ ఉత్సవాల వేడుకలు

వాస్తవ తెలంగాణ ప్రతినిధి సికింద్రాబాద్ నవంబర్ 01:- దీపావళి పండుగ పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ వారసిగూడ అంబిక వైన్స్ లేన్ లో రాజు అద్వరాయంలో ఘనంగా సదర్ ఉత్సవాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం దున్నపోతుల ప్రదర్శనను తిలకించారు. ఆమె వెంట నాగరాజు, స్థానిక సంఘ నేతలు ఉన్నారు



# ఘనంగా దీపావళి పండుగ వేడుకలు



వాస్తవ తెలంగాణ ప్రతినిధి సికింద్రాబాద్ నవంబర్ 01:- సికింద్రాబాద్ నియోజకవర్గం మోండా మార్కెట్ డివిజన్ వార్డ్ డెవలప్మెంట్ ఆఫీస్ లో ఘనంగా దీపావళి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు

# అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎమ్ డి ఆర్ ఫౌండేషన్.

పటాన్చెం వాస్తవ తెలంగాణ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ ఈరోజు ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా, అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

# సంగారెడ్డి లో భారీ వర్షం రోడ్లన్నీ జలమయుం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ ప్రతినిధి ప్రతినిధి టీమాణిక్యం. సంగారెడ్డి జిల్లా పట్టణంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. సుమారుగా రెండు గంటలపాటు వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు రోడ్లపై వర్షము నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందిపడ్డారు. కాలనీలలో కూడా రోడ్లు జలమయమయ్యాయి. మున్సిపల్ అధికారులు పాల్గొని శుభ్రం చేసి వర్షం నీటిని మళ్లించారు. కొన్ని కాలనీలలో మున్సిపల్ అధికారులు అందకపోవడంతో కాలనీవాసులే శుభ్రం చేసుకుని నీళ్లను మురికి కాలువలు వెంబడి వెళ్లేలా చేశారు. అకస్మాత్తుగా ఇంత భారీ వర్షం వస్తుందని ఎవరు ఊహించలేదని ప్రజలు తెలిపారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం

**– ముఖ్య అతిథి గా హాజరైన శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి
నవంబర్ 2 : వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బీసీ కుల గణన & సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమ సమీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేందర్ రెడ్డి. హాజరైన డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి, తాండూర్, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ తరువాత దేశంలోనే తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న కులగణన అణగారిన, వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుంది అన్నారు.

## మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

**– టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**



మిర్యాలగూడ ప్రతినిధి// నవంబర్ ! ిర్యాలగూడ వ్యవసాయ మార్కట కమిటి ాలో సగానికి 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ గత 18 సంవత్సరాలలుగా బీసీలకు అవకాశం రావడం లేదని నల్గొండ జిల్లాలో కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి గ్రామస్థాయి నుండి పార్లమెంట్ దాకా ప్రభుత్వ మరియు పార్టీ పదవులు దక్కుతున్నాయని మెజారిటీగా ఉన్న బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని ఈ దపా జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి అవకాశం కల్పించడం జరిగిందని.అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారు గనుక ఈసారి జనరల్ మహిళలకు కేటాయించినందున జనరల్ మహిళ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## లైసెన్సు లేకుండ మెడికల్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**– డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విన్ కుమార్**



భువనగిరి, రూరల్ నవంబర్ 2 జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, ఆదేశాలనుసారం జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విన్ కుమార్, శనివారం భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామంలోని, పలు మెడికల్ షాపులను, తనిఖీ చేయడం జరిగింది. దుకాణదారుల యొక్కలైసెన్స్ మరియు కొనుగోలు, మరియు విక్రయ బిల్లులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ అండ్, కాస్మెటిక్స్ యాక్ట్ 1940 చట్టం నిబంధనలకు అనుకూలంగా లేని, మెడికల్ షాపులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. ఎవరైనా నిబంధ నలను, ఉల్లంఘించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని మెడికల్ షాపుల యజమానులను హెచ్చరించారు.

## ఘనంగా మద్దిరాజ్ సాయి రతన్ జన్మదిన వేడుకలు....



వరంగల్ జిల్లా: చెన్నారావు పేట
రిపోర్టర్ నవంబర్ 2 మండలం పాపయ్యపేట గ్రామంలో మద్దిరాజ్ సాయి రతన్ జన్మదిన వేడుకలు ఎమ్మెస్సార్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయి రతన్ సామాజిక సేవకుడుగా,ప్రజా సేవకుడిగా, ప్రజారక్షకుడిగా, ప్రజల మదిలో మెలిగే సేవకుడిలా, సమాజంలో సేవకుడిగా ఉట్టిపడేలా ఆయన పేరు మీద సన్నీ అన్న యువసేన ఒక స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండేషన్ ప్రజల ఆరోగ్యం ఎన్నో వైద్య సేవలు నాకు ఆర్థికంగా ఎన్నో సేవలు ఎంతోమంది అభాగ్యులకు ఆసరాగా పేదింటి పెద్ద విద్యార్థుల స్థితిగతులకు ఆసరాగా నిలుస్తూ ఆర్థిక తోడ్పాటు అందిస్తూ నా సన్నీ అన్న ఒక సమాజానికి ఒక ధ్రువతార లా తను అందించే గొప్ప చేయుతులకు , ఈరోజు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ఫ్యాన్లు, పెన్సిళ్లు రబ్బర్లు నిరుపేదలకు పండ్లు పంచడం కార్యక్రమాలను తన జన్మదిన సందర్భంగా సన్నీ అన్న యువసేన ఫౌండర్లు నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో కత్తి స్వామి, అన్వేష్ గౌడ్, సాయి,వెంకన్న నారాయణ, తేజా, రాము శశిధర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల దీవెనలు ప్రజలపై ఉండాలి.

**– తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కరోల్ల చంద్రయ్య ముదిరాజ్.**



మహేశ్వరం, న్యూస్ ప్రతినిధి, నవంబర్ 2: గ్రామదేవతల దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ అన్నారు. శనివారం లేమూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి ఆయన వంతు సహకారంగా 25 వేల రూపాయలను విరాళంగా ఆయన చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు దైవ సన్నిధిలో ప్రతిరోజు ఒక గంట సేపు కేటాయించాలని తద్వారా చెడు ఆలోచనలు దరిచేరకుండా మంచి ఆలోచనలు ఉద్భవిస్తాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పోల్కం బాలయ్య కురుమ, నాయకులు కరోల్ల రాజేష్ ముదిరాజ్ , లేమూర్ కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బ్యాట్మెంటన్ పోటీలకు సాగర్ విద్యార్థి ఎంపిక



నాగార్జునసాగర్ , నవంబర్ 2 అంతర్జాతీయ బ్యాట్మెంటన్ పోటీలకు నాగార్జునసాగర ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థి అనుమోలు నిశాల్ ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని నర్మదాపురంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో బ్యాట్మెంటన్ అండర్ 17 విభాగంలో నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి అనుమోలు నిశాల్ తెలంగాణ రాష్ట్రం తరఫున క్రీడా పోటీలలో పాల్గొన్నట్లుగా తెలిపారు. ఎంపికైన విద్యార్థిని కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## లింగోజిగూడెం నుండి స్వాములవారి లింగోటం గ్రామానికి పోయే రోడ్డుకు హద్దురాళ్ళు నాటించండి



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం గ్రామిణ న్యూస్, నవంబర్ 2. చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం గ్రామం నుండి స్వాములవారి లింగోటం గ్రామమునకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా సర్వే చేయించి హద్దురాలు నాటించాలని చౌటుప్పల్ ఎంఆర్ఓ కార్యాలయంలో వినతి పత్రమును సమర్పించడం జరిగింది. వినతిపత్రంలో పేర్కొన్న అంశాలు లింగోజిగూడెం గ్రామము నుండి స్వాములవారి లింగోటం గ్రామమునకు పోయే రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ సర్వేయర్ చేత సర్వే చేయించి రోడ్డుకు ఇరువైపులా గల భూములకు హద్దురాళ్ళు నాటించి, రోడ్డు ఇరువైపులా భూమి ఆక్రమణలకు గురికాకుండా ప్రభుత్వ నక్ష ప్రకారం హద్దురాలను ఫిక్స్ చేసి గ్రామస్తులకు సహకరించగలరని లింగోజిగూడెం గ్రామ ప్రజలు ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ బాణాల రామ్ రెడ్డి, లింగోజిగూడెం గ్రామ ప్రజలు యు. రమేష్,పీ. శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గణేష్, దామోదర్ రెడ్డి, నరసింహ, మహేశ్వర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన నిరుపేద కుటుంబా నికి ఆర్థిక సాయం చేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం న్యూస్ నవంబర్ 2 ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని సాహెబ్ గూడ గ్రామానికి చెందిన సాతురి జంగయ్య మాజీ వార్డ్ సభ్యులు మ రణించిన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకొని పార్థిహ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆర్థిక సాయం చేసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తోటి ఉపాధ్యాయ బృందం బంధువులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గురుకుల విద్యార్థులు



నాగార్జునసాగర్ , నవంబర్, 2 నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు .బిసి గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్ మరియు మెస్ ఛార్జీలు పెంపుదల చేసినందుకు సాగర్లోని బీసీ గురుకుల విద్యార్థులు ప్లే కార్డులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల పాఠశాల మరియు ఇంటర్ ,డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఆత్మకూర్ నవంబర్ 2 జిల్లా ప్రతినిధి యాదాద్రి,భువనగిరి జిల్లా ఆత్మకూరు,మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు,ఈ స్థానిక కార్యాలయ సిబ్బందిని రైతు సమస్యలు ధరని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ధరణి కి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ లేకుండ అన్ని క్లియర్ చేసినందుకు డిప్యూటీ తహసీల్దార్ సోహెల్ ను అభినందించారు. ధరణి సమస్యలు రాకుండా అప్పటికప్పుడు పరిష్క రించాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ లోనే బీసీ లకు ఎక్కువ ప్రాధాన్యత

**– డీసీసి అధ్యక్షులు పరిగి శాసనసభ్యులు . టీ . రామ్మోహన్ రెడ్డి.**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి
నవంబర్ 2: వికారాబాద్ లోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే (బీసీ కుల గణన ) అంశం పై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశనికి డీసీసీ అధ్యక్షులు, పరిగి శాసనసభ్యులు శ్రీ. టీ.రామ్మోహన్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా శాసనమండలి విప్ ఎమ్మెల్సీ పట్నం. మహేందర్ రెడ్డి, తాండూర్ శాసనసభ్యులు బుయ్యని. మనోహర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ. యాదవ రెడ్డి గారు హాజరు కాగా బీసీ డిక్లరేషన్ అంశం పై సుదీర్ఘ చర్చ జరిగింది ఈ సందర్బంగా రామ్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉదయ్పూర్ డిక్లరేషన్ లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రతి జిల్లా లో సమావేశలు ఏర్పాటు చేసి బీసీ లా సమస్యలపై చర్చించాలని ముఖ్య మంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు అన్నారు అదేవిధంగా అతిత్వరలో బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ నిరంజన్ గారు మరియు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మరొక సమావేశం నిర్వహించడం జరుగుతుంది ఆ సమావేశంలో బీసీ లలో ఉన్న అన్నీ ఉప కులాలు మరియు వారి సమస్యలు లిఖితపూర్వకంగా ఇచ్చే అవకాశాలు ఆ సమావేశంలో ఉంటాయనీ ఈ సందర్బంగా తెలియాచేశారు బీసీల కుల గణన చేపట్టిన ఏకైక రాష్ట్రము తెలంగాణ అని ముఖ్య మంత్రి గారికీ బీసీ లపై ఉండే చిత్తశుద్ధి నీ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ ల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని దీమా వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభరాణి, అదేవిదంగా సీనియర్ నాయకులు v. సత్యనారాయణ, కిషన్ నాయక్, మహిపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,రఘువీర్ రెడ్డి, ధార సింగ్,అనంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, ఉత్తమ్ చంద్, రవి గౌడ్, హన్మంత్ ముదిరాజ్, పరుశరామ్ రెడ్డి,లాల్ కృష్ణ,ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్, రాజ్ శేఖర్ రెడ్డి, జాఫర్, ముక్తార్ షరీఫ్, అశోక్, ఆంజనేయులు, సురేందర్ ముదిరాజ్, సతీష్ రెడ్డి, పల్లవి, రహీం, విజయ్ కుమార్, యాదగిరి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ మార్బుల్స్ అండ్ గ్రానైట్స్ షాప్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి సంబరాలు.



సంగారెడ్డి జిల్లా 2, నవంబర్ కంది మండల కేంద్రంలోని కంది గ్రామంలో ఏర్పాటుచేసిన శ్రీ శివ మార్బుల్స్ అండ్ గ్రానైట్స్ షాప్ యజమాన్యం శివ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అందులో పని చేస్తున్న కార్మికులకు టపాసాలు పంచుతూ, వారితో కలిసి టపాసాలు కాల్చుతూ షాప్ యజమాని శివ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్యాణ తలంబ్రాలాపై ‘ఓం నరసింహా ‘ అని ఏడు అక్షరాల నామం లిఖితం



మిర్యాలగూడ ప్రతినిధి// నవంబర్ 2: ప్రసిద్ధి పుణ్యక్షేత్రము నల్గొండ జిల్లా వాడపల్లి శ్రి లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం పంచ నరసింహ క్షేత్రాల్లో తెలంగాణ లో ప్రసిద్ధి గాంచినది12, 116 బియ్యపు గింజలపై మిర్యాలగూడ పట్టణం కు చెందినా గుంటూరు గేయవర్షిణి ‘ఓం నరసింహ’ అని ఏడు అక్షరాల నామాన్ని లిఖిన్చింది. నవంబర్ 1వ తారీకున స్వాతి నక్షత్రం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దేవాలయ శాఖా వారి అనుమతి తో 726 సంవత్సరములు తర్వత మొదటిసారి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణం కు చెందినా విద్యుత్ శాఖా ఉద్యోగి గుంటూరు శ్రీనివాసు శ్రీలక్ష్మి ల దంపతుల కుమార్తే గేయవర్షిణి స్థానికంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోని ఈ కల్యాణంలో సమర్పించుటకు గాను 17రోజుల పాటు దీక్ష తీసుకుందీ. ఉపవాసం వుంటూ మౌనం పాటిస్తూ నామాలు లిఖించిందం ప్రారంభించి ప్రతి బియ్యపు గింజపై ఓం నరసింహ అని ఏడు అక్షరాల నామాన్ని లిఖించిందంతో పాటూ 7 బియ్యపు గింజలపై నరసింహ స్వామి మంత్రం లిఖిన్చింది. దేవస్థానం ప్రధాన అర్చకులు వారి అనుమతి తో ఉదయమ్ ఏడు గంటలు నుండీ మధ్యాహ్నం రెండు గంటలు వరకు 1116 బియ్యపు గింజలపై ఓం నరసింహ నామాన్ని లిఖించి స్వామీ వారి కల్యాణం లో ఎం.పి.కుందూరు రఘువీర రెడ్డి దంపతుల చేతులమీదుగా ప్రధాన అర్చకులకు సమర్పించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్య





రంగారెడ్డి జిల్లా బ్యూరో జూబ్లీహిల్స్, హైదరాబాద్ – దీపావళి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ మరియు జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కూడా ఉన్నారు. సరితమ్మ ముఖ్యమంత్రితో చర్చలలో పాల్గొంటూ, గద్వాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు, ప్రాజెక్టులు, మరియు సామాజికాభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. చీకట్లను తొలగిస్తూ గద్వాల ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. గత పదేళ్ల విధ్వంసపు పాలన తర్వాత, ప్రజాపాలన ద్వారా గద్వాల ప్రాంతంలో సంక్షేమం మరియు అభివృద్ధి వర్ధిల్లాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తదితరులు కూడా పాల్గొన్నారు.

## విజయవాడ, విశాఖ సిటీలకు మెట్రో సేవలు



విజయవాడ, విశాఖలో మెట్రో ప్రాజెక్టు నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందుకోసం రూ.42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రానికి ప్రతిపాదన పంపినట్లు తెలుస్తోంది. ఉమ్మడి మెట్రోకు రూ.25,130 కోట్లు, విశాఖ మెట్రోకు రూ.17,232 కోట్లు ప్రతిపాదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన సమయంలో కేంద్రం తీసుకొచ్చిన విభజన చట్టం ప్రకారం.. మెట్రో నిర్మాణానికి కేంద్రమే నిధులు

## 25 కోట్ల CRIF నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



నవంబర్, జగిత్యాల్ శనివారం రొజున జగిత్యాల జిల్లాలోని మల్యాల ఎక్స్ రోడ్ నుండి కాచారం గ్రామం వరకు చేపడుతున్న CRIF 25 కోట్ల డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి సి ఆర్ ఐఫ్ 25 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ముందుగా కలెక్టర్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రికి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా డబుల్ బెడ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ఎక్స్ రోడ్ వద్ద వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలానికి వెళ్లే డబుల్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజా చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రజా రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో, ఎంపిడిఓ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు శుభ్రత పై చర్యలేవి.

**– మలేరియా డెంగ్యూ విష జ్వరాలు విజృంభిస్తున్న అలసత్వం ఎందుకు.**
**– మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి, నవంబర్ 2: మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు విస్తరిస్తున్న చెరువుల వద్ద అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్త పరిచారు. శనివారం మీర్ పేట్ మున్సిపల్ పరిధిలోని మంత్రాల చెరువు, పెద్ద చెరువు, చందన చెరువు లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో ర్రపు డెక్కను తొలగించే మిషన్ ను మున్సిపల్ అధికారులకు అందజేయాలని కోరుతూ ఆమె హెచ్ఎండిఏ అధికారులకు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మీర్ పేట్ పరిధిలో ఉన్న చెరువులలో గుర్రపు డెక్క మొక్కలు పెరుగుతుండడంతో చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆమె అన్నారు. ఆయా చెరువులలో హాయ్ సింతు మొక్కలు పెరుగుతున్నాయని వాటి ద్వారా చుట్టూ ఉన్న ప్రజలకు దుర్వాసన వెలువడుతుండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆమె అన్నారు. అతి తొందరలోనే చెరువులలో పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ చెరువులలో ఎక్కువ శాతం ప్రజలు వాకింగ్, వ్యాయామం చేయడానికి వస్తుంటారని వారికి ఓపెన్ జిమ్ లను మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వసతులను కల్పించే బాధ్యత మున్సిపల్ అధికారులు చేపట్టాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డిఈ వెంకన్న , ఆర్ వో చంద్రశేఖర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి , భరత్, రామన్, జంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ వీరు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల అభివృద్ధి

**– రజక విద్య సేవ సంక్షేమ సంఘం లక్ష్యం**
**– రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్**



వికారాబాద్ జిల్లా ప్రతిని( నవంబర్ 2: తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో గత కొన్ని లుగా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికి ప్రోత్సాహక బహుమతులను అందిస్తున్నది తెలిపారు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ ఆధార్కా మంచి మార్కులు సాధిస్తున్న రజక పేద తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థులకు అట్టడుగు రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం మరియు సంక్షేమం కోసం తదితర విద్యా సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సృదయంతో అందించాలని దేవలుటి శంకర్ తెలిపారు. వివిధ డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు ఉపాధ్యాయుల పెన్షన్ ఆధ్వర్యంలో రజక విద్యాసేవ సంక్షేమ సంఘం తరఫున అనేక సేవ కార్యక్రమాలు చేయబోతున్నట్లు ప్రతి ఒక్కరు వారి సహాయ సహకారాలను అందించాలని దేవలోటి శంకర్ తెలిపారు. అలాగే అందిస్తున్నామని ఇకనుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్ట్రాలలో మెరిట్ పర్సెంట్ వస్తాయని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు దేవలుటి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు రజకులు అనేక ప్రాంతాలలో జిల్లాలలో వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అటువంటి విద్యార్థులు కి మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం మా సంస్థను సంప్రదించాలని కోరుతున్నాను. పూర్తి సమాచారం కోసం 8096646072, 6304330529 ఈ నెంబర్ల ను సంప్రదించాలన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం.

**– ఏ డి ఈ శంకర్.**

మహేశ్వరం, ్యస్ ప్రతినిధి, నవంబర్ 2: నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యుత్ కు సంబంధించిన ఏమైనా ఫిర్యాదులు ఉంటే సూచనలు సలహాలను తెలియజేయాలని ఏడిఈ శంకర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తుక్కుగూడలోని సబ్ డివిజనల్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. బిల్లులలో లో వోల్టేజ్, లైన్ షిఫ్టింగ్, కేటగిరి మార్పిడి, విద్యుత్ కు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.
ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి గారి స్ఫూర్తితో.....



వరంగల్ జిల్లా: చెన్నారావుపేట (నె రిపోర్టర్ నవంబర్ 1, 68th స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అండర్ –14,అండర్ –17విభాగాలలో బాల,బాలికలకు కబడ్డీ, కోకో మరియు వాలీబాల్ ఆటలను వరంగల్ హెడ్ క్వార్టర్ లో ఓ సిటీ గ్రౌండ్లో నవంబర్ 5,6 వ తారీకులలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట నెక్కొండ మండలాల జోన్లకు సంబంధించి ఆటల పోటీలకు ఎంపికైన 144 మంది క్రీడాకారులకు చెన్నారావుపేట పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ తొగరు చెన్నారెడ్డి గారి తల్లిదండ్రులైన కిశే : తొగరు గోవర్ధన్ రెడ్డి, కిశే: తొగరు విజయ గార్ల జ్ఞాపకార్థంగా బాల బాలికలకు నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవ రెడ్డి గారి చేతుల మీదుగా టీ షర్ట్ లు బహుకరించడం జరిగింది. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు వీ. స్వప్న, కె. సుధాకర్ జి. బిక్షపతి, కె. నర్సింహా రాములు, జి. వెంకన్న, జి. టాకూర్ మరియు మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, మంద శంకర్ మహమ్మద్ సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళికామాత దీవెనలు ప్రజలపై ఉండాలి.

**– తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరి గల హేమలత రాజు గౌడ్.**



మహేశ్వరం, న్యూస్ ప్రతినిధి, నవంబర్ 2: కాళికామాత దీవెనలు ప్రజలపై ఉండాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ మాంకాలమ్మ గుడి వద్ద కాళీమాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాళికామాత దేవి పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలిక మాత దీవెనలు మున్సిపాలిటీ ప్రజలతోపాటు, నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని ఆమె వేడుకున్నారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలను ఆమె తెలియజేశారు.

## సదరు ఉత్సవాలు యాదవులకు ప్రత్యేక గుర్తింపు.

**– మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, న్యూస్ ప్రతినిధి, నవంబర్ 2: సదర్ ఉత్సవాలతో యాదవ సోదరులకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యాదవులు ప్రతియేట నిర్వహించే సదర్ ఉత్సవాలు తెలంగాణ వ్యాప్తంగా జరుగుతుండడం సంతోషం అని ఆమె అన్నారు . దున్నపోతుల విన్యాసాలు యువకుల నృత్యాలు, ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జల్లెల లక్ష్మయ్య, కౌన్సిలర్లు రెడ్డి గల్ల సుమన్, బాట సురేష్ , రాజు, శేఖర్ రెడ్డి, అశోక్, సుధాకర్ , తిరుమలేష్, నరసింహ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పర్మిషన్ లేకుండా అక్రమంగా తయారు చేస్తున్న పన్నీరు సీజ్



యాదాద్రి,నవంబర్ 2 జిల్లా ప్రతినిధి యాదగిరి గుట్ట లో ఎటువంటి లైసెన్స్ పర్మిషన్ లేకుండా నడుస్తున్న,పనీర్ తయారు కేంద్రం పై ఎస్ ఓ టీ దాడి, మున్నా మియా అనే వ్యక్తిని అదుపులోకి,తీసుకొని విచారించగా అతను ఫుడ్ లైసెన్స్,మరియు ట్రేడ్ లైసెన్స్ లేకుండా అపరి శుభ్ర వాతావరణం లో పెద్ద ఎత్తున పనీర్ తయారు చేసి, సికింద్రాబాద్ పికెట్ లో ఉండే ఉదయ్,అను పనీర్ డీలర్ ద్వారా మారెడ్ పల్లి,అల్వాల్ లో గల సంతోష్ ధాబా, ఖార్కానా లో గల శాంతి ధాబా మరియు ఇతర హెూటల్ లకు విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిసినది పోలీసు వారు హెూటల్ యజమానులకు లైసెన్స్ లేని తయారు కేంద్రాల వద్ద ముడి సరకు కొన కూడదని,హెచ్చరించటం జరిగినది అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి లైసెన్స్ లేని అపరి శుభ్ర త తయారు కేంద్రాల గురించి పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## యాచారం నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన నర్సింహారావు




యాచారం న్యూస్ నవంబర్ 2 యాచారం పోలీస్ స్టేషన్ సీఐగా గతంలో విధులు నిర్వహించిన సిఐ శంకర్ కుమార్ బదిలీపై మహేశ్వరం వెళ్లారు అతని స్థానంలో మహేశ్వరం ట్రాఫిక్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న ఏ నరసింహారావు బదిలీపై యాచారం సీఐగా నియమితులయ్యారు

## ఏఐటీయూసీ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్..**



రూదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, నవంబర్ 2 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్ లో ఈనెల 12వ తేదీన జరిగే ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. శనివారం రోజున చౌటుప్పల్ లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ... 1920 అక్టోబర్ 31న ముంబై మహానగరంలో ఆవిర్భావించిన భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల కోసం అనేక సంక్షేమ చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీ కే దక్కుతుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాటిని మార్చేసి 4 లేబర్ కోడ్ లుగా మర్చి కార్మికుల పైన దాడి చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని కార్మిక నాయకులకు, కార్యకర్తలకు కార్మిక చట్టాలతో పాటు హక్కులు, బాధ్యతలు పై రాజకీయ చైతన్యం పెంచడానికై నవంబర్ 12, 2024 మంగళవారం రోజున జయశ్రీ గార్డెన్స్ లో జరిగే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్ సివిల్ సప్లై అమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల్ల శంకరయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, నాయకులు ఎర్ర యాదయ్య, ఆరుట్ల నరేష్, బి సత్తయ్య, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ లో శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం





నాగార్జునసాగర్ , నవంబర్ ,2
నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం కు లాంచి ప్రయాణాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ శనివారం నాడు ప్రారంభించింది. శనివారం ఉదయం 10 గంటలకు 40 మంది ప్రయాణికులతో బయలుదేరే లాంచీని నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల కొండ అన్నపూర్ణ పూజలు చేసిన అనంతరం జండా ఊపి ప్రారంభించారు. శనివారం ఉదయం 10 గంటలకు బయలుదేరిన లాంచీ సాయంత్రం నాలుగు గంటలకు శ్రీశైలం చేరుకుంటుంది. ఆదివారం ఉదయం 10 గంటలకు తిరిగి శ్రీశైలం నుండి బయలుదేరి సాయంత్రం నాలుగు గంటలకు నాగార్జునసాగర్ చేరుకుంటుంది. ఈ సందర్భంగా నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని దానిలో భాగంగా టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవలే నాగార్జునసాగర్ ను సందర్శించి పరిశీలించారన్నారు.

ఈ కార్యక్రమంలో టూరిజం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరసింహ, స్థానిక లాంఛీ యూనిట్ మేనేజర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జ్యోతి అరవింద్ నాయక్





యాచారం న్యూస్ నవంబర్ 2 యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన కరంటో త్ సక్రి వైఫ్ అఫ్ మంగ్తఅనారోగ్యకారణంగా ఉదయం మరణించారు వారి కుటుంబానికి ప్రగడ సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి మంతన్ గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి యాదయ్య ఆధ్వర్యంలో మంతన్ గౌరెల్లి మాజీ ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్ మరణించిన కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ యాట శ్రీనివాస్ తారా సింగ్ నాయ క్ రవి సీతారాం ఆర్టీసీ యాదయ్య కనుక శ్రీను యాట వెంకటేష్, శ్రీశైలం పెరుమండ్ల యాదయ్య మోహన్ పూజ రమేష్ సోమయ్య రంగయ్య సత్యానంద్ రవికుమార్ జంగయ్య మోటిలాల్ రాము బట్టు యాదయ్య బిచ్చ యాచారం మండల యూత్ నాయకులు పటాన్ అఖిల్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మామిడిపల్లి లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

**– ట్రాన్స్ఫార్మర్ తీగల షాక్ తగిలి గేదెలు మృత్యువాత**



(మామిడిపల్లి)ఆర్మూర్ నియోజక వర్గ పరిధిలోని మామిడిపల్లి జాతీయ రహదారి ప్రక్కన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఎన్నో రోజుల నుండి రక్షణ ఏర్పాటు లేకుండా అలాగే పరిమితం అయిపోయింది.నేడు శనివారం రోజున సాయంత్రం మల్యాల పెద్ద బోజన్న మరియు ఆకుల రాజేశ్వర్ కు చెందిన పాడి గేదెలు ఆ యొక్క ట్రాన్స్ఫార్మర్ తీగల కరెంట్ షాక్ తగిలి అక్కడే మృత్యువాత పడ్డాయి.బాధితులు ఇదంతా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తాము పాడి గేదెల ఆదాయం తో పాటు సుమారు మూడు లక్షల రూపాయల వరకు నష్టపోయామని లబోదిబోమంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి

**– గోశిక స్వామి**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని.. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి అన్నారు. సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ 10 వ వార్డు మహాసభ లోకమోని మల్లేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా గోశిక స్వామి మాట్లాడుతూ.. ఆరు హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేనటువంటి పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామన్నారు. అదేవిధంగా 15 సంవత్సరాల నుండి రేషన్ కార్డు రానటువంటి నిరుపేదలు చాలామంది ఉన్నారు. కావున అందరికీ రేషన్ కార్డులు పెన్షన్ రానటువంటి పేదలకు పెన్షన్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కమిటీ కార్యదర్శిగా కందగట్ల ఆనంద్ సహాయ కార్యదర్శులుగా కలకుంట్ల శివ లోకముని మల్లేశంను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక కరుణాకర్, గోశిక అంజయ్య, మలిగే ముత్యాలు, గుర్రం బాలయ్య, శ్రీను, గజ్జల రాజు ,కమిటీ సభ్యులు గోశిక సుమతి, దీప, అలివేలు, చింతల మధుసూదన్ రెడ్డి, కందగట్ల లలిత తదితరులు పాల్గొనడం జరిగింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794